**కథ**

# మనసులు

ఆర్.ఎస్.హైమవతి



## మల్లెమనసు:

''విడవకముందే అమ్మ ఒడికి దూర మౌతాను.

దేవుని చెంత చేరతానో?

కాంతల కురుల్లో కూరుకుం టానో?

కళ్యాణ వేదికలకి కట్టబడతానో?

శోభనపురాత్రి శృంగార చేష్టలలో నలుగుతానో?

రాజకీయ నాయకుల మెడలలో మలినమౌతానో?

అంతా అయోమయం. గడ్డిపూవు నైనా కాకపోతిని.

## గడ్డిపూవు మనసు:

''పుడితే మల్లెపూవుగా పుట్టాలి

విడవకముందే అపురూపంగా కోసి తీసుకెళ్తారువాసన చూసి తన్మయత్వం చెందుతారు.

భగవంతుని పాదాల చెంత చేరుస్తారు

మనసారా ముడులలో ముడుస్తారు.

ఉన్న ఒక్కరోజు జీవితంలో వెలు గులు నింపుతారు.నా జీవితం అడివి కాచిన వెన్నెలే!ఎవ్వరూ నన్ను కొయ్యడా నికి రారు.వచ్చిన 'పసిరి కంపు' అని తృంచి పడేస్తారు''

పువ్వుల విషయమే అలా వుంటే ఇక మనుషుల సంగతి చెప్పాలా?

★ ★ ★

సుజాత, సురేష్‌లకి ఏ లోటూ లేదు. మంచి హోదాగల ఉద్యోగం. కారు, నౌకర్లు అంతా బాగానే వుంది. వారికి తీరని కోరిక ఒక్కటే. సంతానం లేకపోవడం. పెళ్లై ఏన ఏడా దికల్లా ముగ్గురైన వారికి అది విచారించవలసిన విషయంగా అనిపించదు. పెళ్లై పదేళ్ళయినా సంతానం లేకపోయేసరికి కనిపించిన దేవుడికల్లా మొక్కి, దానాలు, ధర్మాలు చేసి చెట్టు చుట్టూ, పుట్ట చుట్టూ తిరిగి, ఎవరేది చెప్పినా చేసి చివ రికి ఓ గైనకాలజిస్ట్‌ని సంప్రదించారు.

ట్యూబులు మూసుకుపోయిన కారణంగా బిడ్డ సంచీకి అండాన్ని గ్రహించి ఫలదీకరణ జరిగే మార్గం లేదు కనుక 'టెస్ట్‌ట్యూబ్ బేబీ'ని స్వీకరించక తప్పదు అని తేల్చి చెప్పింది ఆ డ్యాక్టరు. డబ్బుకి లోటు లేదు కనుక లక్షలు ఖర్చు చేసి గర్భం ధరించింది ఆ పద్ధతిలో సుజాత. నవమాసాలు నిండాక అమ్మాయి పుట్టింది. ముట్టుకుంటే కందిపోయేలాంటి మంచి తెలుపు రంగుతో బుగ్గలు గులాబీ రంగులో ఎంతో ముద్దొచ్చేలా వుంది పాప. 'శ్వేత' అని పేరు పెట్టుకున్నారా దంపతులు.

లేక లేక కలిగిన సంతానం. ముద్దులు మూటలు కట్టే రూపం. ఇక చెప్పాలా? ఆ తల్లిదం డ్రులకే కాదు తాత, నానమ్మలకీ, పనివాళ్ళకీ అందరికీ ముద్దే! అపు రూపంగా పెరిగి పెద్దదైంది శ్వేత. పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది.

పెళ్ళి చేస్తే పరాయి ఇంటికి పంపాల్సి వస్తుందని ఎన్ని మంచి సంబంధాలు వచ్చినా ససేమిరా అన్నారు.

అన్నీ ఉన్నవాళ్ళు ఇల్లరికం రావడానికి ఒప్పుకోలేదు. లేని వాళ్ళైతే వీళ్ళ డబ్బుకి ఆశపడి చేసుకుని ఆస్తి తగలెడతారని బెంగ.

ఆఖరుకి వెతికి వెతికి ఎన్నో పరీ క్షలు పరోక్షంగా పెట్టి ఉత్తముడు, బుద్ధిమంతుడు అని నిర్ణయించి శైలేష్‌కిచ్చి వివాహం జరిపించారు. శైలేష్ చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయి మేనమామగారింట పెరిగినందువల్ల అత్తమామలనే తల్లిదండ్రులుగా అనుకుని అత్తవా రింట ఉండడానికి అంగీకరిం చాడు.

★★★

శ్వేత, శైలేష్‌లది ముచ్చటైన జంట. అమ్మాయి, అబ్బాయి ఇద్దరు సంతానం. పిల్లలు చూడముచ్చటగా వుంటారు. అందరి దృష్టిలో వారిది అపురూప కుటుంబం.

శైలేష్ వ్యాపారం వృద్ధి చెయ్యడానికి తరుచు ఊళ్ళు తిరుతూంటాడు. ఊళ్ళో ఉన్నా ఎప్పుడూ ఫోన్ కాల్స్ అటెండ్ చెయ్యడంతోనే సరిపోతుంది. తృప్తిగా భార్యాపిల్లలతో కలిసి భోజనం చేసిన పాపాన పోడు. ఎప్పుడూ బిజీ నెస్ బిజినెస్.

ఇక తన ఒంటరితనాన్ని అధిగమించడానికి శ్వేత తనకంటూ కొన్ని వ్యాపకాలు పెట్టు కుంది. మహిళా మండలి, సంఘ సేవ, వగైరా పనులతో తనని తాను మరిచిపోవడానికి ప్రయ త్నిస్తుంది. పిల్లలకి స్కూలు, ట్యూషన్లు, అమ్మమ్మ, తాతలతో ఆటలు సరిపోతుంది.

★★★

ఆకాశం మేఘావృతమై వుంది, శ్వేత మన సులాగే! పడక గదిలో కిటికీ దగ్గర కూర్చుని వుంది శ్వేత. అక్కడినించీ చూస్తే తమ ఇంటి ముందు వున్న చిన్న పూలతోట కనిపిస్తుంది. తీర్చిదిద్దిన లాన్‌లో అక్కడక్కడ గులాబీ, చామంతి, గుండు మల్లెవంటి పూలచెట్లు, మధ్య మధ్యలో ఆర్చిలమీద ఎక్కించిన మాలతి, సన్నజాజి, విరజాజి, చెంబేళీ వంటి లతలు, గేటు నించీ ఇంటివరకూ దారికిరువై పుల మందార, సంపెంగ, నందివ ర్ధనం, గన్నేరు, గరుడవర్ధనం వంటి రకరకాల పూలచెట్లు, మరోవైపు పెరటిలో జామ, సపోటా, మామిడి, దానిమ్మ, సీతాఫలం, కొబ్బరి వంటి ఫలవృ క్షాలు ఎంతో చూడముచ్చటైన తోట.

సుజాత, సురేష్‌ల పర్యవేక్ష ణలో, పనివాళ్ళ పనితీరుతో రోజురోజుకీ కొత్త అందాలని సంతరించుకుంటుంది ఆ తోట.

తోటమాలి కూతురు మల్లిక మల్లెపూలు కోసి దండకట్టి తెచ్చి ఇచ్చింది ''అమ్మగోరూ! పెద్దమ్మ గోరు మీకిమ్మన్నారండి'' అంటూ.

ఆ పూల దండ వైపు రెప్పవా ల్చకుండా చూసింది శ్వేత. ఈ మల్లెపూలు ఏ అనురక్తికీ నోచుకో కుండా నాలాగే వృధాగా వాడిపోతు న్నాయి అనుకుంది శ్వేత.

అందరికీ తన మీద విపరీత మైన ప్రేమే! తను పువ్వులు కోసి కట్టుకుంటూంటే కూడా కంది

## డేరింగ్ గాళ్ రీమా

**రీమాసేన్ నటించిన తమిళ సినిమాలు వర సగా హిట్ కావడంతో ఇప్పుడామెకి మంచి డిమాండ్ ఏర్పడింది. వీటిలో రెండు సినిమాలు యువ హీరో విశాల్‌తో ఆమె కలిసి నటించింది. దాంతో విశాల్‌తో ఆమె ప్రేమాయణం వార్తలు చెన్నయ్ సినీ ఫీల్డులో గుప్పుమన్నాయి. 'సిని మాల్లో ఇలాంటివి మామూలే. మేమిద్దరం రెండు సినిమాల్లో కలిసి నటించగానే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. వాటిని నేనేమీ పట్టించు కోను. నా కెరీర్‌పైనే నా దృష్టంతా' అని కొట్టిపా రేసింది రీమాసేన్.**



పోతానని అమ్మకి బాధ. అందుకే పనిమనిషి చేతే రోజా కోసి దండ కట్టించి తనకిమ్మం టుంది. ఏ పనీ చెయ్యనివ్వరు. కదిలితే కంది పోతానని, నడిస్తే నలిగిపోతానని మరీ ఇంత అపురూపంగా పెంచినందువల్లే తనకంటూ ఓ ప్రత్యేకత, వ్యక్తిత్వం లేకుండాపోయాయి.

## సదాఫ్ అవుతున్న సదా!

**స్వతహాగా ముంబాయికే చెందిన సదాఫ్ 'సదా'గా మారి తెలుగు తెరపై హీరోయిన్ అయింది. ఆ తర్వాత తమిళ, కన్నడ సినిమాల్లోనూ నటించిన సదా ఇన్నాళ్లకి తన హోమ్ టౌన్‌కి వెళ్తోంది. త్వరలోనే ఆమె ఓ హిందీ సినిమాలో నాయికగా నటించబోతోంది. ఆమీర్ ఖాన్ తమ్ముడు హైదర్ ఖాన్ నాయకుడుగా నిర్మాణం కానున్న ఓ హిందీ సినిమా ద్వారా బాలీవుడ్‌కి సదా పరిచయం కాబోతోంది. ఇక అక్కడే ఎక్కువ చాన్సుల కోసం ప్రయత్నాలు చేయడానికి సదా రెడీ అవుతున్నట్టు వినికిడి.**


తన పిల్లలనైనా తనని సాకనివ్వరు. ''నేనేం చెయ్యాలి? నాకేం పనుంది? వాళ్ళతో నువ్వేం తంటాలు పడతావు? నేను చూసుకుంటాలే'' అంటూ తన దగ్గిర ఉండనివ్వకుండా వాళ్ళే తీసుకెళ్ళిపోతారు.

మహిళా మండలిలో కూడా తననో ప్రత్యేక వ్యక్తిగా చూస్తారు గాని తనని ఏ పనీ ముట్టుకోనివ్వరు. భర్త సరేసరి. టూర్లలోనే సగం రోజులు గడిచిపోతాయి. ఊళ్ళో ఉన్నప్పుడైనా ఏ తువ్వాలైనా అందివ్వబోయినా ''నీకెందుకు డియర్ శ్రమ? నే తీసుకుంటాగా?'' అంటూ తనే తీసుకుంటాడు.

''అయ్యో! నాకు పనిలేక పిచ్చెక్కినట్లుంది'' అని చెప్తే ఎవరూ అర్థం చేసుకోరే!

''నీకు పని చెయ్యడం ఏం ఖర్మ? పుస్తకాలు చదువుకో! టి.వి.చూడు'' అంటూ సలహాలిస్తారు.

టీవీలో చెత్తసీరియల్స్, చెత్తసినిమాలు, ఫాషన్ న్యూస్ తప్ప వేరే ఏముంది? ఇక పుస్తకాలు.



ఇదివరలోలా రకరకాల మేగజైన్స్ లేవు. ఉన్న ఒకటి రెండు మేగజైన్స్ ఎంతసేపు చదువుతాను?

అందరు గృహిణుల లాగా తనకీ తన భర్తకి, పిల్లలకి వండి పెట్టుకుని వారిలో ఆనందాన్ని చూసి ఆనందించాలని కోరిక. ఆ కోరిక కోరికగానే వుండిపోతోంది. తన కాఫీ కూడా తనని కలుపుకోనివ్వరు. వాళ్ళందరూ తన మీద చూపించేది అమితమైన ప్రేమ. కానీ అది తనకి స్వేచ్ఛని పాతిపెట్టే సంకెళ్ళులా అనిపిస్తోంది.

★ ★ ★

రోడ్డవతల పెద్ద బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ జరుగుతోంది. ఆ కాంపౌండ్ లోపల ఓ చిన్న గుడిశెలో వాచ్‌మెన్ కుటుంబం కాపురం వుంటారు. రోజంతా వాళ్ళూ కూలీలతోపాటుగా పనిచేస్తారు. సాయంకాలం ఆరు లోపల కూలీలంతా వెళ్ళిపోతారు. తరువాత వాచ్‌మెన్, పెళ్ళాం గుడిశ పక్కగా మరుగు చేసుకుని శుభ్రంగా స్నానం చేస్తారు. ఉన్న రోజు కూరో, నారో వండుకుంటారు. లేకపోతే గంజి కాచుకుని తాగి హాయిగా నులక మంచం మీద పడుకుంటారు.

వారికి రేపటికి దాచుకోవాలనే తాపత్రయం లేదు. ఆరోజు కూలి ఆరోజు తీసుకుంటారు. ఆరోజుకి కావలసినవి కొనుక్కుంటారు. కబుర్లు చెప్పుకుంటూ హాయిగా ఆరోజు గడుపుతారు. వారి ముఖంలో ఎప్పుడూ ఆనందమే!

మళ్ళీ పొద్దున్నే లేస్తూనే కాలకృత్యాలు తీర్చుకొని ఇంత చద్దన్నం తిని పనిలో దిగుతారు.

వాళ్ళిద్దరూ ఎంత చక్కగా దాంపత్య జీవితాన్ని సాగిస్తున్నారు? తన భర్త కూడా ఈ బిజినెస్‌లు మానేసి- హాయిగా ఇంట్లో వుండి, పనివాళ్ళని, వంట ఆవిడని మానిపించి ఆడుతూ పాడుతూ పనిచేసుకుంటూ పిల్లలతో ఆడుతూ వారికి ట్యూషను మానిపించి స్వయంగా చదువు చెప్పుకుంటూ- ఓహ్! ఎంత ఆనందం? అది చెప్తే తన వాళ్ళెవరూ అర్థం చేసుకోరేం? పైగా ఆ పన్లన్నీ చేస్తే ఏదో తమ పరువుకి భంగమన్నట్లు మాట్లాడుతారు.

మరోసారి రోడ్డవతల వాచ్‌మెన్ గుడిశ వైపు చూసింది శ్వేత. గుడిశ బైటే నులక మంచం వేసుకుని ఇద్దరూ కూర్చుని ఒక బొచ్చెలో అన్నం పెట్టుకుని ఒకళ్ళకొకళ్ళు కబుర్లు చెప్పుకుంటూ సరసాలాడుకుంటూ నవ్వుకుంటూ తినిపించుకుంటున్నారు. 'ఓహ్! భాగ్యమంటే వారిదే భాగ్యం! అంతకన్నా ఏం భాగ్యం కావాలి? తన కార్లు, మేడలు, డబ్బు, హోదా అన్నీ ఆ ఆనందం ముందు దిగదుడుపే!' ఇలా సాగుతున్నాయి శ్వేత ఆలోచనలు.

★ ★ ★

''మావా! ఆ ఎదురింటి మేడ అమ్మగోరు ఎప్పుడూ ఆ కిటికీ కాడ కూకుని వుంటాది. సూసినావా? ఆ యమ్మ ఎంత అందంగా వుంటదో? ముట్టుకుంటే కందిపోయే మాదిరుంటది. పెద్దమేడ. తోట, కార్లు, పనోళ్ళు, ముద్దొచ్చే ఇద్దరు పిల్లలు. అన్నీ వుండి ఎందుకంటావు? అలా దిగులుగానే వుంటది. అదే నేనైతే ఎంత ఉషారుగుంటనో? జనమంటే అదీ జనమ'' అంది వాచ్‌మెన్ పెళ్ళాం రత్తాలు.

''ఏందేవ్? నీకు కోరికలు కోటలు దాటుతున్నట్టుండాయి జాగరత మల్లా! అల్లాకెలాటి కట్టాలుండాయో మనకేటి?''

అన్నాడు రాములు.

''ఆళ్ళకి కష్టాలా? కష్టాలెలా వుంటాయో కూడా తెల్దు ఆల్లకి. అయినా ఊరికే అన్నాలే మావా! నేనేం ఆల్లలా ఉండాలని కోరుకో టంలా!''

''మనకి మాతరం లోటేమిటే? హాయిగా ఇద్దరం కష్టబడి సంపాదించుకుంటున్నాం. పిల్ల గాళ్ళని అమ్మ, నాన్నల కాడ బెట్టి సదివించుకుం టున్నాం. రోజు కూలీలో తినగా మిగిలింది సీటీ కట్టి అప్పుడప్పుడు కోకో, పంచో, చొక్కానో ఏదోటి పిల్లకి, మనకి కొనుక్కుం టున్నాం. ఆమద్దె నువ్వు మనసుపడ్డావని ఓ పాలి సీటీ డబ్బు వచ్చినప్పుడు నీకు రాళ్ళదు ద్దులు సేయించినానా? అవెట్టుకుంటే నువ్వెలా దగదగ మెరిసిపోనావే?''

''సరేలే! సంబడం! అది కాత్తా పిల్లగాళ్ళ ఇసుకూలు పీజులకంటూ అట్టుకుపోయి తాకట్టు ఎట్టినావుగా!''

''ఏం సేత్తాం? నాకేం సరదా ఏటి? అవసరా నికి తాకట్టెట్టినా మరోపాలి డబ్బొచ్చినప్పుడు ఇడిపిత్తాను. అయెట్టుకుని కులుకుదుగానిలే! బాధపడమాకే''

''ఏటో మావా! మన బతుకులు ఎప్పుడూ ఇంతేనా? ఎక్కడ ఆ కంట్రాక్టరు బిల్డింగు కడితే అక్కడో గుడిశ ఏసుకుని ఉండడం. మన కంటూ ఓ ఇల్లు, వాకిలి లేదు. అలా వుంటే పిల్ల గాళ్ళని మనకాడే ఎట్టుకుని సదించుకుంటూ ఆళ్ళని సూసుకుంటూ ఉండొచ్చు గదా!'' అంది రత్తి.

''ఏం సేత్తామే? నీకు గురుతులేదూ? అమ్మ, నాన్నకాడ మనింటిలో ఉన్నప్పుడు ఎక్కడా పనిదొరక్క పత్తులుండేటోళ్ళం. పిల్ల గాళ్ళకి కూడా కూడు ఎట్టలేక ఎలా ఏడిసే టోళ్ళం? ఏదో ఈ కంటాట్టరు పున్నెమాని మనకి పని దొరికాక ఈ మాత్తరం సుకంగా వున్నాం. మనకి సదూలేదు. ఇంతకన్నా ఎక్కువ ఆశలెట్టుకోకూడదే! మన బతుకులిలా ఎల్లి పోతే సాలు''

''మన పిల్లగాళ్ళు పెద్దోల్లయి బాగా సదూకుని సంపాదించి మన కోరికలు తీరుత్తారులే మావా?''

''ఒసేవ్! అట్టాంటి కోరిక లెట్టు కోమాక! తరవాత ఏడిసి సత్తావ్! ఆ శివతాత పనేమయింది? కొడుకు కలెట్టరయిండని ఎంత ఆనందంగా సెప్పిండు? ఎంత సంబరపడిండు? అయితే ఆ కొడుకేం సేసిండు? గాపకం లేదూ?''

''ఉందిలే మావా! ఆడో ముదన ట్టపోడు. 'అబ్బ' అని సెప్పుకుం దుకి నామోసి అంట. పనోడని అందరికీ సెప్పి తిరిగి సూడకుండా ఎల్లిపోయిండు. తను, పెండ్లాము ఎన్నో కూలి పన్లు సేసి పొట్ట కట్టి పెట్టుకుని తిండి తినక గంజినీళ్ళు తాగి కొడుకు తమని సుకపెడతాడని సదియిస్తే ఆడు గుండెల మీద తన్ని ఎల్లిపోయిండు ఎదవ సచ్చి నోడు. ఆ బాద తట్టుకోనేక గుండాగి సచ్చిపో యిండు శివతాత. ఆడిపెళ్లాం అదురుట్టవంతు రాలు ముందే ఎల్లిపోయింది. మన పిల్లగాళ్లు అలాంటోళ్ళు కారుమావా! రతనాలు'' అంది రత్తాలు.

''సాల్లేవే! సిన్నప్పుడు అందరూ అట్టాగే వుంటారు. పెద్దోల్లయ్యాక తెలుత్తుంది యారు ఎసుంటాళ్లో! అందికే ఆల్లు మన్నేదో సుక పెట్టే త్తారని ఆశపెట్టుకోకూడదు. మన బతుకుల్లా ఆల్ల బతుకులుండకూడదు. ఆల్లు సుకంగా ఉండాలని కోరుకుందాం. అంతే!'' అన్నాడు రాములు.

''అంతే నంటావా? ఎదురు మేడ అమ్మగో రిలా కూకుని సుకపడే యోగం నాకు రాదం టావా? కడదాకా మన బతుకులింతేనా?'' అంది రత్తాలు మేడవైపు చూస్తూ.

''మల్లెపూవు మల్లెపూవే! గడ్డిపువ్వు గడ్డి పువ్వే! మల్లెపూవు వాసన గడ్డిపువ్వు కొస్తదా? నీ ఎర్రిగాని, మన పిల్లగాళ్ళకి ఆ అదురుట్టం పడితే ఆల్లని సూసి మనం సంబర పడదాం. అంత కన్నా ఎక్కువ కోరికలెట్టుకోమాక!'' అన్నాడు రాములు.

★ ★ ★

''శ్వేతా డియర్! ఏమిటి? ఎప్పుడూ డల్‌గా వుంటున్నావు? ఊరునించీ ఫోన్ చేసినా డల్‌గానే జవాబిస్తావు. ఏమయింది? ఒంట్లో బాగుం డడం లేదా? అత్త, మామ కూడా చెప్పారు. నువ్వు ఎవరితోనూ కనీసం పిల్లలతో కూడా సరిగా మాట్లాడడం లేదని, మూడీగా వుంటు న్నావని, ఏమిటి నీ ప్రాబ్లెం?'' అడిగాడు శైలేష్.

చెయ్యి పెట్టి ఎదురుగా కన్‌స్ట్రక్షన్‌లో వున్న బిల్డింగ్ దగ్గర గుడిశ వైపు చూపించింది శ్వేత. అక్కడ నులక మంచం మీద కూర్చుని రోడ్డు లైట్ల వెల్తురులో కబుర్లాడుకుంటూ నవ్వుకుం టున్నారు ఆ దంపతులు. శైలేష్‌కి ఏమీ అర్థం కాలేదు. అందులో ఏముంది? అనిపించింది.

''వాచ్‌మెన్, పెళ్ళాం గుడిశ ముందు నులక మంచం మీద కూర్చుని కబుర్లు చెప్పుకుంటు న్నారు. అందులో ఏముంది?'' అన్నాడు.

''అందులోనే ఆనందం వుంది. అలా మనం కబుర్లు చెప్పుకుని ఎంత కాలమైంది? వాళ్ళు పడే కష్టంలో ఆనందముంది. నన్ను ఏ పనీ చెయ్యనివ్వకుండా మీరంతా మీ అతి ప్రేమతో నన్ను కట్టి పడేస్తున్నారు. నన్నేదో అపు రూపంగా చూసుకుంటున్నామని మీరంతా అనుకుంటున్నారుగానీ నన్నో షోకేస్ బొమ్మలా మనసు లేకుండా చేస్తున్నామని మీరు అర్థం చేసు కోడం లేదు. నా ఆనందం మీ పనులు, పిల్లల పనులు స్వయంగా చేసుకోవడంలోనే వుంటుం దిగాని, ఇలా కాళ్ళు చేతులు కట్టిపడేస్తే వుండదు'' గట్టు తెగిన నదీ ప్రవాహంలా కది లించే సరికి మంటలు అధికంగా ఎప్పుడూ లేనంత తీవ్రంగా వచ్చాయి శ్వేత నోటి నుండి. దాంతో తల్లిదండ్రులు కూడా మేడ మీద కూతురు గదికి వచ్చి చేరారు. అందరూ అవా క్కయ్యారు.

''వంట మనిషిని మానిపించండి. ఎలాగో మెల్లగా నేర్చుకుని నేనే చేస్తాను. ట్యూషన్ టీచర్ని మానిపించండి. నేనే పిల్లలకి పాఠాలు చెప్తాను. నాలో ఆనందం చూడాలనుకుంటే నేను చెప్పినట్లు చెయ్యండి'' అంది తీక్షణంగా.

ఆమె ఆవేదన గ్రహించిన అందరూ మెల్లిగా అందుకు ఒప్పుకున్నారు. అంతేకాదు, కొన్నాళ్ళు తన పన్లు మేనేజర్‌కి ఆఫీసర్లకి అప్ప చెప్పి తను ఇంట్లోనే వుండి ఆమెతో గడపాలని, కొన్నాళ్ళు విహార యాత్రలు చేసి రావాలని నిర్ణ యించాడు శైలేష్. ఆ మాటలకి శ్వేతలో కలిగిన ఆనందాన్ని అంతా తృప్తిగా చూసి ఆనందిం చారు.

మల్లెపూవు గడ్డిపూవుగా, గడ్డి పువ్వు మల్లెపువ్వుగా మారలేకపో యినా మనసున్న మనుషులు మనసు పెట్టి ప్రయత్నిస్తే ఆనందాలని కొంత వరకైనా స్వంతం చేసుకోవచ్చు. ఏ సుఖమైనా ఎదుటి వారిలో చూసిన ప్పుడే ఆనందంగా కనబడుతుంది. అనుభవానికి వస్తే అలవాటుగా పరి ణతి చెంది ఆనందం కరిగిపోతుంది. అందుకే అన్నారు 'దూరపుకొండలు నునుపు' అని.

